

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక







సంపుటి: 3 సంచిక: 279 పేజీలు: 8 సంపాదకులు: రోళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు ఆదివారం, 02 ఆగష్టు 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 279 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR SUNDAY, 02 AUGUST 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI





## భోగాపురం ఎయిర్ పోర్టు..
# అభివృద్ధికి కొత్త రన్‌వే

- స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు
- నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి
- చంద్రబాబు విజన్‌తో ఎపి అభివృద్ధిలో పరుగెడుతోంది
- 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం
- విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం




**రోమింగ్ న్యూస్, విజయనగరం :** స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు


మిగతా 2 లో





## ధరణి అక్రమాలపై
# ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం
- నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు
- భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల
- త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు.




# తెలంగాణ రైజింగ్-2047'లో
## భాగస్వామ్యం అవ్వండి

ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా... ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా... అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించామన్నారు.

- ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టి కృషితోనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి
- సీఎస్ఆర్ ద్వారా కీలక పాత్ర పోషించాలని కార్పొరేట్ సంస్థలకు పిలుపు
- సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'లో మంత్రి శ్రీధర్ బాబు




## గోదావరి జలాలపై తెలంగాణకు
# నష్టం

- నీళ్లు మళ్లించే ఏపి కుట్రలు వేగమయ్యాయి
- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ



## సోషల్ మీడియాతో పాత్ర
# మరువలేనిది

"వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోంది"

తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు.

హైదరాబాద్: యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.

తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే


-2వ పేజీలో

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

హైదరాబాద్: ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల



ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా

లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్దిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

# సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది



లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

## తెలంగాణ రైజింగ్-2047'లో భాగస్వామ్యం అవ్వండి



హైదరాబాద్: కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) ద్వారా 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యసాధనలో భాగస్వామ్యం కావాలని కార్పొరేట్ సంస్థలకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. ప్రభుత్వం, పరిశ్రమలు, సమాజం సమష్టిగా కృషి చేస్తేనే రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా (ఐసీఎస్ఐ), హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో కొండాపూర్ లోని తెలంగాణ కాంట్రాక్టర్స్ కల్చరల్ క్లబ్ లో రెండ్రోజుల పాటు నిర్వహించనున్న '50వ సదరన్ ఇండియా రీజినల్ కాన్ఫరెన్స్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్'ను శనివారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'తెలంగాణ రైజింగ్-2047' అనేది కేవలం ప్రభుత్వ కార్యక్రమం కాదని, సమాజంలోని అన్ని వర్గాల భాగస్వామ్యంతో సాకారమయ్యే అభివృద్ధి విజన్ అని వివరించారు. ఆర్థిక వృద్ధితో పాటు సామాజిక పురోగతి సమాంతరంగా సాగేలా... ఆవిష్కరణల ద్వారా ఉపాధి అవకాశాలు సృష్టించేలా... అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి, దాని ఫలాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరేలా ఈ బృహత్తర ప్రణాళికను రూపొందించామన్నారు. ఈ లక్ష్య సాధనలో ప్రభుత్వం... పరిశ్రమలు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ రంగం భాగస్వామ్యానికి అత్యంత ప్రాధాన్యమిస్తోందన్నారు. సీఎస్ఆర్ ద్వారా సమాజంలో మార్పు తెచ్చే కార్యక్రమాల అమలుకు, పరిశ్రమల స్థాపనకు సంబంధించి ప్రతి దశలోనూ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు భాగస్వామిగా, సహాయకారిగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు భరోసానిచ్చారు. ఏఐ, డేటా గవర్నెన్స్, సైబర్ భద్రత వంటి అంశాలు కార్పొరేట్ ప్రపంచంలో కొత్త సవాళ్లుగా మారుతున్న నేపథ్యంలో కంపెనీ సెక్రటరీలు... కేవలం కంప్లయన్స్ నిపుణులుగా కాకుండా స్ట్రాటజిక్ బోర్డ్ అడ్వైజర్లుగా మారాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కంపెనీలు కేవలం లాభార్జనే కాకుండా... సస్టైనబుల్, ఎథికల్ వ్యాపార వృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్


**హేళన చేసిన వారు అడ్రస్ లేకుండా పోయారు**

**కష్టాల్లో ఉన్న ఎపిని ఆదుకున్న ప్రధాని మోడీ**

**పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును కాపాడిన ప్రధాని**

**ఉత్తరాంధ్ర దిశ మారబోతోందని చంద్రబాబు వెల్లడి**

**దేశాన్ని డిజిటల్ ఇండియాగా మార్చే ఘనత మోదీదేనని ప్రశంసల వర్షం కురిపించారు. సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్ ద్వారా కాలుష్యం తగ్గిస్తున్నారని తెలిపారు. దేశంలో తీవ్రవాదం, నక్సలిజం లేకుండా చేశారని చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం సుభిక్షంగా ఉందని వెల్లడించారు. మోదీ లాంటి నేతను తన రాజకీయ జీవితంలోనే చూడలేదని అన్నారు. నేషన్ ఫస్ట్ అనే ప్రధానిని తొలిసారి చూస్తున్నామని చెప్పారు.**



**2027 నాటికి పోలవరం పూర్తిచేసి ప్రధాని చేతుల మీదుగా జాతికి అంకితం చేస్తామని, అలాగే 2028 నాటికి అమరావతి తొలి దశను పూర్తి చేసి ప్రధానితో ప్రారంభింప చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలిసి పునర్నిర్మిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నామని చెప్పారు.**

విజయనగరం: స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయన్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా. 13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట, రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావంతులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో

సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభించారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు.

**ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయ్**

విజయనగరం: భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభంతో ఉత్తరాంధ్ర కలలకు రెక్కలొచ్చాయని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కష్టాల్లో ఉన్న ఏపీకి ప్రధాని మోదీ ఆక్సిజన్ ఇచ్చారని కొనియాడారు. రాజధాని అమరావతికి నిధులు ఇచ్చి ప్రధాని అండగా నిలిచారని ఉద్ఘాటించారు. పోలవరం, రైల్వేజోన్, విశాఖ ఉక్కును మోదీ కాపాడారని ప్రశంసించారు. ఎయిర్‌పోర్ట్‌కు భూములు ఇచ్చిన రైతులకు పాదాభివందనాలు చేస్తున్నానని పేర్కొన్నారు. ఏపీని పునర్‌నిర్మాణం చేస్తామని హామీ ఇచ్చామని.. చేస్తున్నామని స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రధాని మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో పాల్గొని సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఈ ప్రాంతానికి ఎర్రబస్సు కూడా రాదని కొందరు హేళన చేశారని సీఎం విమర్శించారు. అవహేళన చేసినవారు అడ్రస్ లేకుండా పోయారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉత్తరాంధ్రలో సరికొత్త చరిత్రకు నాంది పలికామని ఉద్ఘాటించారు. గూగుల్, స్టీల్ కంపెనీలతోపాటు చాలా సంస్థలు వచ్చాయని వివరించారు. ఉత్తరాంధ్ర దశ, దిశ మారబోతున్నాయని వెల్లడించారు. రెండేళ్ల క్రితం విధ్వంసమైన రాష్ట్రాన్ని చూశామని పేర్కొన్నారు. ప్రధాని మోదీ సహకారంతో ఉత్తరాంధ్రలో 189 ప్రాజెక్టులకు పెట్టుబడులు రాబోతున్నాయని వివరించారు. ఉత్తరాంధ్రలో అన్నిరకాల వనరులు ఉన్నాయని వెల్లడించారు. ఉత్తరాంధ్ర నుంచి వలసలు తగ్గుతాయని అభిప్రాయపడ్డారు. ఇక్కడికే ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చేలా చేస్తామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. దేశాన్ని మోదీ 12 ఏళ్లుగా సమర్థంగా నడిపిస్తున్నారని సీఎం కొనియాడారు.

## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం



హైదరాబాద్: గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శిం చారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.



భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక
గుంటూరు వార్తలు
ఆదివారం, 02 ఆగష్టు 2026




# "ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు" కార్యక్రమం

### 22వ డివిజన్ శ్రీనివాసరావు పేటలో నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడమే లక్ష్యంగా "ఇంటింటికి కూటమి ప్రభుత్వం - సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావు పేటలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అదేవిదంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి పనులపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలిసి వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ప్రభుత్వం అందించిన ఫలితాలను నేరుగా తెలియజేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరిగాయని, పెట్టుబడుల ఆకర్షణ, మౌలిక సదుపాయాల విస్తరణ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం విశేష పురోగతి సాధించిందన్నారు. అదే సమయంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడమే కాకుండా, ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా



సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటినీ సమతుల్యంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల్లో ఎలాంటి అసంతృప్తికి తావులేకుండా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు.

సమాజంలో ఇప్పటికీ ప్రజలను తప్పుదోవ పట్టించే విధ్వంసకర శక్తులు ఉన్నాయని, అందుకే ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు నేరుగా వివరించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి బూత్, ప్రతి గడపకు చేరుకుని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తు న్నామని తెలిపారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు రాజకీయాల్లో విమర్శలు వాస్తవాలు, ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాల ఆధారంగా ఉండాలని, వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా ఏఐ సాంకేతికతను ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి ప్రమాద కరమని అన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూని కేషన్స్ శాఖ సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు పెమ్మసాని చంద్రశేఖర్ పై ఏఐ సాంకేతికతతో అంబటి రాంబాబు రూపొందించిన వీడియోలను సోషల్ మీడియాలో ప్రచారం చేయడం తీవ్రంగా ఖండనీయమన్నారు. ప్రజలకు సేవ చేస్తూ కేంద్రం నుంచి వందల కోట్ల రూపాయల నిధులను తీసుకువచ్చి గుంటూరు పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ ప్రజాదరణను చూసి ఓర్వలేకే ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు.

రాజకీయాల్లో ఉద్యమాలు, ధర్నాలు, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయకుండా ఏఐతో తప్పుడు వీడియోలు సృష్టించి వ్యక్తుల ప్రతిష్టను దెబ్బతీయడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రజాస్వామ్యంలో రాజకీయాలు ప్రజల విశ్వాసాన్ని గెలుచుకునేలా ఉండాలిగానీ, చౌకబారు రాజకీయాలు, అసత్య ప్రచారం, వ్యక్తిగత దూషణలు, కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేయడం సరైంది కాదన్నారు. అభివృద్ధిని రాజకీయంగా ఎదుర్కోలేక ఏఐఆధారిత దుష్ప్రచారాలను ఆశ్రయించడం వైసీపీ నాయకుల దివాళాకోరుతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా అంబటి రాంబాబు హుందాగా రాజకీయాలు చేయడం నేర్చుకోవాలని, వాస్తవాలతో ప్రజల ముందుకు రావాలని సూచించారు. ఏఐఆధారిత తప్పుడుప్రచారం వెనుకఉన్న బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు ప్రజలు మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతి నిధులు, కుటుంబ సాధికార సమితి సభ్యులు, మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భోగాపురం పూర్తి చేస్తే జగన్ కు కడుపు మంట ?

### ఎమ్మెల్యే నసీర్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావు

**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : ఆంధ్ర రాష్ట్రానికే తలమానికంగా ఉన్న భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తే కడుపులో అంత మంట ఎందుకు జగన్ అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ప్రశ్నించారు. ఇంటింటికీ ప్రచారంలో భాగంగా స్థానిక ఆర్టీసీ కాలనీ మన ఇంటికి-మన నసీర్ కార్యక్రమం టీడీపీ జిల్లా అధ్యక్షుడు పిల్లి మాణిక్యాలరావుతోకలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, వెనుకబడిన ప్రాంతమైన ఉత్తరాంధ్ర రూపురేఖలను మార్చే అత్యంత ప్రతిష్టాత్మకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమైందన్నారు. ఉత్తరాంధ్ర 'గేమ్ ఛేంజర్' అని చెప్పారు. ఇంత గొప్ప ప్రాజెక్టు పూర్తి చేస్తే



తమ హయాంలోనే నిర్మించామని జగన్ గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. వైసీపీ హయాంలో కేవలం 26 శాతం మాత్రమే బోగాపురం ఎయిర్ పోర్టు పనులు పూర్తి చేశారని తెలిపారు. ఆ తర్వాత గాలికి వదిలేశారని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పూర్తి చేసిన భోగాపురం విమానాశ్రయం కేవలం ఒక రవాణా కేంద్రం మాత్రమే కాదని, ఇది ఉత్తరాంధ్ర యువత కలలు, ఉద్యోగ అవకాశాలు, పారిశ్రామిక వికాసానికి వేదిక అని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఒక ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమాన్ని అందిస్తున్నామని తెలిపారు. అర్హులకు త్వరలోనే పింఛన్లు అందిస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ అమలు చేశామని, స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. ఏ ఇంటికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వస్పందన వస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు దాసరి రాజా మాస్టర్, అన్వర్, జబీ, పిచ్చిరెడ్డి, బాజీ, రూబెన్, వెంకటేశ్వర్లు, మహేష్, దాసు, కోటి, రాజా, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు సంక్షేమ పాలనకు నిదర్శనం

### ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి** : ఆంధ్రప్రదేశ్ లో పెన్షన్ లబ్ధిదారుల ముఖాల్లో చిరునవ్వులు, సంక్షేమ పాలనకు నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 9వ లైన్‌లోని సాయి తేజ అపార్ట్‌మెంట్ నుంచి నిర్వహించిన ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా పాల్గొని, లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన



లబ్ధిదారులకు ప్రతి నెలా ఇంటి వద్దకే పెన్షన్ అందించే విధానాన్ని కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. సమాజంలో ఆర్థికంగా బలహీన వర్గాలకు భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చినహామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. పెన్షన్ పథకం వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల జీవితాల్లో ఆర్థిక భద్రతను కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తోందని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వపథకాల ఫలాలు నేరుగాచేరేలా చర్యలు తీసుకుంటున్నామని, సంక్షేమం మరియు అభివృద్ధి రెండింటినీ సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు స్థానికులు పాల్గొన్నారు.

# వ్యాపారవేత్త మాదల శ్రీనివాస్ కిడ్నాప్ చేసేందుకు యత్నించిన దుండగులు

### డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అనుచరులని మాదల శ్రీనివాస్ పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు

**గుంటూరు, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి** : డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అనుచరులు తనను కిడ్నాప్ చేయడానికి ప్రయత్నించారని చంద్రమౌళీనగర్లో నివాసం ఉంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, మాదల శ్రీనివాస్ పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 30 మందికి పైగా నాలుగైదు వాహనాల్లో వచ్చారని, నలుగురు లోపలకు వచ్చి ఇంట్లో నిద్రిస్తున్న తనను అప హరించేందుకు ప్రయత్నించారన్నారు. ఈ విషయాన్ని బంధువులు, స్నేహితులు, పట్టాభిపురం పోలీసులకు తెలపడంతో తనవాళ్లు 25 మంది వరకు వచ్చారని, ఇంతలో పట్టాభిపురం పోలీసులు



రంగప్రవేశం చేయడంతో కిడ్నాప్ వ్యవహారం బెడిసి కొట్టిందన్నారు. మధ్యాహ్నం 2నుంచి4 గంటల వరకు ఈ హైడ్రామా నడిచిందన్నారు. దీనికి సంబంధించి శ్రీనివాస్ ఫిర్యాదులో తెలిపిన వివరాలు ఈవిధంగా ఉన్నాయి. రఘురామ కృష్ణరాజుకు చెందిన తమిళనాడులో ఉన్న ఇంద్బురత్ పవర్ జన్కామ్ లిమిటెడ్కు నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్ కింద 2022-23లో రూ.100 కోట్లకు హైదరాబాద్లో జరిగిన ఆక్షన్లో కొనుగోలు చేశానన్నారు. ఆ సంస్థ సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్ (ఎస్ఎఫ్ఐవో) పరిధిలో ఉందని, దీనికి సంబంధించి దర్యాప్తు ఇప్పటికీ కొనసాగుతోందన్నారు. ఎస్ హెచ్ వో అధికారులు తన దగ్గర ఉన్న సమాచారాన్ని అందించాలని కోరారు. రఘురామ సంస్థకు సంబంధించి కొనుగోలు చేసిన విషయాలు దర్యాప్తు సంస్థకు చెబుతానన్న అభద్రతా భావంతో కిడ్నాప్ చేయించాలని పన్నాగం పన్నారన్నారు. ఆర్ఆర్ఆర్ స్వయంగా ఫోన్ చేసి మా అనుచరులు వెంట కారు ఎక్కి రావాలని బెదిరించారని శ్రీనివాస్ తెలిపారు. పట్టాభిపురం రాణాలో పోలీసులకు ఫిర్యాదు చేశానని, నాకు ఆయన నుంచి ప్రాణహాని ఉందని, రక్షణ కల్పించాలని శ్రీనివాస్ కోరారు.

# ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మేనిఫెస్టో హామీలు అమలు చేయాలి

### ఐక్యంగా పోరాడితేనే సమస్యలకు పరిష్కారం : బొప్పరాజు వెంకటేశ్వర్లు

**గుంటూరు, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి** : ఏపీ జేఏసీ అమరావతి సంఘానికి అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమావేశం శనివారం గుంటూరులోని రెవెన్యూ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మెప్మా, సెర్ప్ శాఖల తరహాలో హెచ్ఆర్ పాలసీని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస




టైమ్‌స్కేల్, సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పే రివిజన్ కమిషన్‌ను ఏర్పాటు చేసి అందులో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రాతినిధ్యం కల్పించాలని, కమిషన్ నివేదిక వచ్చే వరకు మధ్యంతర భృతి ప్రకటించాలని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచాలని కోరారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా ఉద్యమిస్తేనే ఫలితాలు సాధ్యమవుతాయని



ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ అమరావతి కమిటీ సభ్యులు ఘనంగాసత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు గంటా సంపత్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశవ, గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్ కిరణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు నూకబత్తిన నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల అశోక్, జిల్లా కోశాధికారి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు కోడూరు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ట్రైనీ అధికారులకు ప్రాక్టికల్ అవగాహన కార్యక్రమం

**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : గుంటూరు జిల్లా పోలీసు కార్యా లయంలో 2023 గ్రూప్-1 ట్రైనీ అధికారులకు ప్రాక్టికల్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ వకుల్ జిందల్ పాల్గొని శాంతిభద్రతలు, ప్రభుత్వ విధానాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారంపై మార్గదర్శనం చేశారు. రాజకీయ ఒత్తిళ్లను అధిగమిస్తూ చట్టబద్ధంగా, నిష్పాక్షికంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు అంకితభావంతో సేవలందించే అధికారులుగా ఎదగాలని ట్రైనీలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రమణమూర్తి, ఎస్ పి డి ఎస్ పి అలహరి శ్రీనివాస్, ఐటీ కోర్ సీఐ నిస్సార్ భాష, ఆర్ఐలు సురేష్ బాబు, శ్రీహరి రెడ్డి, కృష్ణయ్య, ట్రైనింగ్ సూపర్వైజర్ చిన్న బాబు,31 మంది ట్రైన్ అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ప్రారంభం



**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : గుంటూరు శ్రీనివాసరావుతోటలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను డి ఎం హెచ్ ఓ కె.విజయలక్ష్మి ప్రారంభించారు. బిడ్డ పుట్టిన గంటలోపే ముర్రుపాలు పట్టాలని, ఆరునెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువుకు రోగనిరోధక శక్తిని పెంచి వ్యాధుల నుండి కాపాడుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డా. శ్రీవల్లి, డిపిఎమ్ఓ డా. సుజాత, డిపిహెచ్ఎంఓ ఇంచార్జ్ డా. ప్రియాంక, వైద్యాధికారి డా. అఖిల్, డిపిఓ సైమన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వాలీబాల్ పోటీల్లో జీఎంసీ కి రన్నరప్ స్థానం



**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం నిర్వహించిన పీజీ అంతర్ కళాశాల క్రీడల్లో గుంటూరు మెడికల్ కళాశాల వాలీబాల్ జట్టు రన్నరప్ గా నిలిచింది. పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాలలో ఈ పోటీలు జరిగాయి. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి, ఇతర అధ్యాపకులు క్రీడాకారులను అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ట్రోఫీని ప్రిన్సిపల్ కు అందజేశారు.

# పూర్వ విద్యార్థుల సేవా దృక్పథం అందరికీ ఆదర్శం : డా.సుందరాచారి



**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : గుంటూరు మెడికల్ కళాశాల 1990 ఎంబీబీఎస్ పూర్వ విద్యార్థుల సేవలను ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.వి.సుందరాచారి అభినందించారు. వారి విరాళాలతో పాథాలజీ మ్యూజియం ఆధునికీకరణ, లెక్చర్ హాల్, వాక్-ఇన్ స్టోర్, రికార్డు గది పునరుద్ధరణ పనులు పూర్తయ్యా యని తెలిపారు. ఈ అభివృద్ధి పనులు విద్యార్థులకు మెరుగైన బోధన వాతావరణం కల్పిస్తాయని, పూర్వవిద్యార్థుల సేవాదృక్పథం ఇతరులకు ఆదర్శమని ప్రశంసించారు.

# ఏ.ఎన్.యు లో ఉచిత మొబైల్ రిపేరింగ్ శిక్షణ

**గుంటూరు, 01 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి** : ఆచార్య నాగా ర్జున విశ్వవిద్యాలయం సిఎస్ఆర్ విభాగం ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ రిపేరింగ్ శిక్షణ కార్యక్రమం ఆగస్టు 10 నుంచి ప్రారంభం కానుంది. ఐదు రోజుల పాటు జరిగే ఈ శిక్షణలో మొబైల్ రిపేరింగకు సంబంధించిన ప్రాథమిక, ఆధునిక సాంకేతిక అంశాలపై నిపుణులు శిక్షణ అందించనున్నారు. ఈ కార్యక్రమం బ్రోచర్ను వీసీ గంగాధర్ శనివారం ఆవిష్కరించి, యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలక మండలి సభ్యులు మరియు రోసాడైరెక్టర్ ప్రొఫెసర్ మురళీ మోహన్, పాలకమండలి సభ్యులు ఆచార్య పి.సుధాకర్, డిస్టెన్స్ కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్ర, హయ్యర్ ఎడ్యుకేషన్ కన్సల్టెంట్ ఆచార్య జీ. రోశయ్య, ఓఎస్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏలేరు సాగునీరు పంపిణీని కట్టుదిట్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్






**కాకినాడ బ్యూరో, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** ఏలేరు ఆయకట్టు కింద సాగు నీరు పంపిణీని వంతులు వారి విధానాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కాకినాడ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ రెవెన్యూ, వ్యవసాయం, ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఏలేరు ఆయకట్టు కింద సాగునీరు పంపిణీని వంతులు వారి విధానం అమలు, అధికారుల బృందం నిత్యం పర్యవేక్షణ, రైతులకు ఎల్నినో ప్రభావం, సాగునీరు ఎద్దడి, పంటల భీమా నమోదుపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై సిబ్బందికి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం, ప్రస్తుత జిల్లాలో సాగు నీటి వనరుల లభ్యత వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఏలేరు జలాశయం కింద ఉన్న ఆయకట్టుకు అలాంటి సమస్యలు తలెత్తకుండా పంతులు వారి విధానాన్ని అత్యంత కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. సాగునీరు పంపిణీ వంతులవారి విధానం పటిష్టంగా అమలయ్యేలా రెవెన్యూ వ్యవసాయం ఇరిగేషన్ అధికారులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ బృందంలోని అధికారులు నీటి విడుదల సమయంలో అనధికారికంగా సాగునీరు వినియోగించ కుండా నిత్యం పర్యవేక్షణ చేసి, చివరి పంట భూములకు సజావుగా సాగునీరు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.ఇందుకు జిల్లా స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసామని చెప్పారు. రైతులు సాగునీరుపై కంట్రోల్ రూమ్ నెంబర్ 9849903879కు ఫోన్ చేసి తమ సమస్యను తెలియపరచవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా రైతులందరూ ఖరీఫ్ సీజన్ కుసంబంధించి పంటలబీమానమోదు చేసుకునేలాచూడాలన్నారు. ఏలేరు ఆయకట్టు కింద సాగవుతున్న 53 వేల ఎకరాలు పంటల బీమా కింద నమోదయ్యేలా చూడాలన్నారు.ఆగస్టు 15 నాటికి రైతులందరూ తప్పనిసరిగా పంటల బీమా పథకం కింద నమోదు అయ్యేలా అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎల్నినో ప్రభావం, పంటల భీమా నమోదు,రైతులను ఆరుతడి పంటలవైపు ప్రోత్సహించడం వంటి అంశాలపై రైతు సేవా కేంద్రం స్థాయిలో సాగునీటి సంఘాలు, రైతు సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లిబాబు, వ్యవసాయ శాఖ అధికారి కె రాబర్ట్ పాల్, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, డీఈ రవి కుమార్, ఎల్డీఎం సీహెచ్ఎస్వీ ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ క్రికెట్ క్లబ్ చొరవతో పునర్వైభవం దిశగా కొత్తవలస జెడ్పీ హైస్కూల్ క్రీడా మైదానం

పిచ్చి మొక్కలు, చెత్తాచెదారాన్ని తొలగించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చిన శ్రీ క్రికెట్ క్లబ్ యువకులు



**కొత్తవలస, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం లో "మన పాఠశాల.. మన బాధ్యత" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ కొత్తవలస స్థానిక యువత జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానం పరిరక్షణకు నడుం బిగించింది. ఎంతోకాలంగా నిర్లక్ష్యానికి గురైన ఈ మైదానం పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో పాటు మానవ, జంతువుల వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతూ విద్యార్థులు, క్రీడాకారులు వినియోగించలేని స్థితికి చేరుకుంది. ఈ దుస్థితిని చూసి చలించిన శ్రీ క్రికెట్ క్లబ్ యువకులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి జేసీబీ సహాయంతో పిచ్చి మొక్కలను పూర్తిగా తొలగించారు. అనంతరం చెత్తాచెదారాన్ని శుభ్రం చేసి క్రీడా మైదానాన్ని మళ్లీ పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. యువత చేసిన ఈ శ్రమదానం స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంది. విద్యార్థుల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు క్రీడలు ఎంతో అవసరమని, అందుకు క్రీడా మైదానాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యువకులు తెలిపారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు ప్రజల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో ఈ కార్యక్రమం మరోసారి చాటిచెప్పిందని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు. స్థానికులు మాట్లాడుతూ శ్రీ క్రికెట్ క్లబ్ యువత సేవాభావంతో చేపట్టిన ఈ కార్యక్రమం ఇతర గ్రామాలకు సైతం ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఇకపై క్రీడా మైదానాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు, అవసరమైన క్రీడా సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను కోరారు. ఒక మంచి సంకల్పంతో ముందుకు వచ్చిన యువత కృషి ఫలితంగా జిల్లా పరిషత్ హైస్కూల్ క్రీడా మైదానం మళ్లీ తనపూర్వ వైభవాన్ని సంతరించుకునే దిశగా అడు గులు వేస్తుండటం అభినందనీయమని ప్రజలు కొనియాడారు.

# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్



పెండింగ్ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి

**మచిలీపట్నం, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో 2026 సెప్టెంబర్ 12వ తేదీ (రెండవ శనివారం) జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుట్టాల గోపి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని అన్ని న్యాయస్థానాల పరిధిలో ఈ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని పేర్కొన్నారు. ఇందులో సివిల్ కేసులు, రాజీకి వీలైన క్రిమినల్ కేసులు, ఎక్సైజ్కు సంబంధించిన రాజీ కేసులు తదితర వివిధ రకాల కేసులను పరస్పర అంగీకారంతో త్వరితగతిన పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యాజ్యదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ కేసులను పరస్పర రాజీ ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా సమయం, వ్యయం ఆదా కావడంతో పాటు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.

# టిటిడి ఆధ్వర్యంలో ఘనంగా లక్ష్మీ అమ్మవారి కుంకుమార్చన



**రేపల్లె, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రేపల్లె ఒకటో వార్డు ఎస్టి కాలనీలో ఉన్న శ్రీసీతారామాలయంలో మంగళవారం నుండి శుక్రవారం వరకు జరిగిన ధార్మిక కార్యక్రమాలు శుక్రవారం తో ముగిశాయి. షుమారు 50 మంది మహిళలతో ఘనంగా లక్ష్మీ అమ్మవారి కుంకుమార్చన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీటీడీ ధార్మిక సేవా సభ్యుడు పొన్నపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి పూజించి సేవించటం వల్ల సకల శుభాలు కలుగుతాయని లక్ష్మీ అమ్మవారిని పూజించటం వల్ల సకల ఐశ్వర్య భోగభాగ్యాలు కలిగి శుభాలు కలుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమ శంకరరావు, టీటీడీ ధార్మిక సేవా సభ్యులు పేరం కోటేశ్వరరావు, జంగం శ్యాంప్రసాద్, శొంఠి బాబు రావు నంబూరు వేణు, రమాదేవి, వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకుడికి నిత్యావసరాలు అందజేసిన మాస్



**రేపల్లె, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** మాదిగ జాతి అభ్యున్నతికై అహర్నిశలు కృషి చేస్తామని మాస్ వ్యవస్థాపకుడు సుద్ధపల్లి నాగరాజు పేర్కొన్నారు. నల్లూరిపాలెం గ్రామానికి చెందిన, రోడ్డు ప్రమాదంలో కాలు కోల్పోయిన, నల్లూరి సుజన్ బాబుకు సుద్ధపల్లి నాగరాజు, కూచిపూడి మోహన్ మాదిగ ఆధ్వర్యంలో 50కేజీల బియ్యం, నిత్యావసరాలు శనివారం రేపల్లె పట్టణంలో అందజేశారు. ఈసందర్భంగా సుద్ధపల్లి నాగరాజు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకుడిగా జ్యాతి కోసం సుజన్ బాబు ఎంతో త్యాగం చేశారని గుర్తు చేశారు. మాదిగ జాతి కోసం మాస్ నిత్యం అందుబాటులో ఉంటుందని కొనియాడారు. ఈ విధంగా పతి నెల సహాయం చేస్తామని వెల్లడించారు.మాస్ రాష్ట్ర అధ్యక్షుడు కూచిపూడి మోహన్ మాదిగ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో కాలుకోల్పోయి, చాలా ఇబ్బందులు పడుతున్నాడన్న విషయం తెలుసుకుని ముందుకొచ్చామన్నారు. దాతలు సహాయం ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మాస్ నాయకులు ఉన్నం సన్నీ, తాతపూడి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాలు



**చెరుకుపల్లి, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** చెరుకుపల్లి మండల కేంద్రమైన చెరుకుపల్లి వెలుగు కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమం నకు అధ్యక్షత వహించిన సిడిపిఓ ఎం. అనసూయ మాట్లాడుతూ తల్లిపాలు ప్రకృతి ప్రసాధించిన వరంఅని పుట్టిన గంటలోపు తలి పాలు ఇవ్వాలని బిడ్డ కు 6 నెలలు వచ్చేవరకు తల్లిపాలు కొనసాగించాలి, తల్లి మంచి పౌష్టికాహారం తీసుకోవటంవలన బిడ్డకుసమృద్ధిగా పాలు లభ్యమౌతాయని, అదేవిధంగా అంగన్వాడీ ల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని అందరూ వినియోగించు కోవాలని తెలిపారు. కావూరు పిహెచ్సి హెల్త్ సూపరవైజర్ శ్రీనివాస రావు, రాజకుమారి మాట్లాడుతూ తల్లి పాలు ఇవ్వటం వలన తల్లి కి రొమ్ము, గర్భశాయ కాన్సర్ వచ్చే ప్రమాదం తగ్గుతుందని, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం ఏర్పడుతుందని అన్నారు. ఏపిఎం త్యాగరాజు మాట్లాడుతూ మంచి పౌష్టికాహారం అందేలా పెరటి తోటలు పెంచుకుని వాటి ద్వారా వచ్చే కూరగాయలు ఆకు కూరలు వినియోగించు కోవాలని అన్నారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలపడినప్పుడే ఆరోగ్య వంతమైన బిడ్డకు జన్మ నివ్వటానికి అవకాశం ఉంటుందని అన్నారు.ముఖ్యఅతిధిగావిచ్చేసిన ఎంఆర్ఓ మాట్లాడుతూ తల్లి మంచి ఆహారం తీసుకుంటేనే బిడ్డకు పోషకాలతో కూడిన పాలు అందించగల్గుతారని, అంగ న్వాడీసెంటర్ల ద్వారా ప్రభుత్వం ఇచ్చే అదనపు పౌష్టికాహం ఉపయోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపరవైజర్ ధనలక్ష్మి, అంగన్వాడీ పాల్గొన్నారు.

# టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ



**రేపల్లె, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామీజీ దివ్య ఆశీస్సులతో, మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం, రామానంద ట్రస్ట్ వాడరేవు చీరాల వారిచే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రేపల్లె సబ్ బ్రాంచ్ ద్వారా శనివారం బ్లడ్లో బ్యాంక్ టీబీ వ్యాధిగ్రస్తులకు 35 మంది కి పౌష్టికాహార పోషక పదార్థాల కిట్ల పంపిణీ జరిగినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బ్లడ్లో బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వసంతం మాట్లాడుతూ టిబి వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడుతూ, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని త్వరలోనే టీవీ రహిత క్షయ వ్యాధి రహిత భారతదేశం రావాలని కోరినారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతశి వీరరాఘవయ్య మాట్లాడుతూ రెడ్ క్రాస్ ద్వారా అందిస్తున్న ఈ సహాయాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని క్షయ వ్యాధి రోగ్రస్తులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, బయట సంచరించే అప్పుడు మాస్క్వాడాలని ఇతరులకు జబ్బు వ్యాప్తి చెందకుండా చూసుకోవాలని తెలియజేశారు. టి.ఈ.పి ద్వారా లభించే ఉచిత ముందుల్ని క్రమం తప్పకుండా వాడుకోవాల నారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఈ.పి, ఎస్.టి.ఎస్ వెంకటేశ్వరావు, హెల్త్ సూపర్వైజర్ చక్రధర్, శ్రీధర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు డి. శ్రీనివాసరావు, సయ్యద్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

# తల్లి పాలు అమృతం తో సమానం : హెల్త్ అసిస్టెంట్ సత్యారావు

వీరభద్రాపురం లో తల్లి పాలు వారోత్సవాలు



**కొత్తవలస, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** విజయనగరం జిల్లా కొత్తవలస మండలం వియ్యంపేట ఐ.సి.డి.ఎస్ పరిధి లో గల వీరభద్రపురం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లో గర్భిణులకు, బాలింతలకు, తల్లులకు తల్లి పాలు ప్రాముఖ్యత పై అవగాహన కల్పించినట్లు హెల్త్ అసిస్టెంట్ సత్యారావు తెలిపారు. పుట్టిన గంట లోపు బిడ్డకి తల్లి పాలు త్రాగించాలని, మొదటి ఆరు నెలలు తల్లి పాలు మాత్రమే తరించాలని తెలిపారు. తల్లి పాలు వలన రోగ నిరోధక శక్తి వస్తుందని, తల్లి పాలు వలన ఐ.క్యూ పెరుగుతుందని, అలర్జీలు రావని, శ్వాసకోశ వ్యాధులు, డైయే రియా వంటి వ్యాధులు రావని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ చెల్లియ్యమ్మ, పార్వతీ, ఆశ వర్కర్స్ వెంకట లక్ష్మీ, లీలా కుమారి, గౌరీ, ఎర్నమ్మ లు పాల్గొన్నారు.

# కాకినాడ గాంధీ నగర్ బాలభవన్ కార్పొరేషన్ కార్యాలయంలో పాము కలకలం



**కాకినాడ బ్యూరో, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** శుక్రవారం నాడు కార్యాలయం శుభ్రం చేస్తుండగా ఒక్కసారిగా పాము కనపడటంతో అధికారులు కంగారు పడ్డారు. కొద్ది సేపటికి పాము అదృశ్యం అయ్యింది. ఉదయం నుండి సాయంత్రం వరకు ఉద్యోగులు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహించారు. శనివారం మరలా కార్యాలయం శుభ్రం చేస్తుండగా ఒక ఉద్యోగి టేబుల్ వద్ద ప్రత్యక్షమైంది. భయంతో పరుగులు పెట్టిన ఉద్యోగులు వెంటనే కార్యాలయం సిబ్బంది అప్రమత్తమై పాముని చంపి వేశారు. మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ కార్యకలాపాలు నిర్వహించే కార్యాలయంలో పాము కనపడటం,కార్యాలయం వెనకాల అపరిశుభ్రం గా వుండటంతో ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో టిడిపి నాయకులు



**కొండపల్లి, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం లబ్ధిదారులకు అందజేశారు. బుధవారం కొండపల్లి మున్సిపాలిటీ 26వ డివిజన్ ఆర్సిఎం కాలనీ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నూబోయన చిట్టిబాబు, కొండపల్లి మున్సిపల్ పార్టీ అధ్యక్షులు కరిమి కొండ బాలాజీ, సొసైటీ చేర్మెన్ కోయ నెహ్రు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక స్థిరత్వానికి యోగ సాధన అవసరం : యోగ నిపుణులు లంకె జనార్దన్



**కొండపల్లి, 01 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** మానసిక స్థిరత్వానికి యోగ సాధన అవసరమని యోగ నిపుణులు లంకె జనార్దన్ అన్నారు. ఎస్.వి.సి.టీ శాంతివన్ యోగ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొండపల్లి బి కాలనీ ఆడిటోరియంలో గత 15 రోజులుగా నిర్వహించిన ఉచిత యోగశిబిరం శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా జనార్దన్ మాట్లాడుతూ మాన సిక పరిపక్వత, భావోద్వేగ నియంత్రణ యోగా తోసాధ్య పడు తుందన్నారు. యోగావల్ల ఒత్తిడి సాధారణీకరించబడి మానసి కోల్లాసం చేకూరుతుందన్నారు. వ్యక్తి, కుటుంబం, సామాజిక శాంతికి యోగ మార్గం అవసరం అన్నారు. ఈ సందర్భంగా సాధకులు జనార్దన్ ను శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సాయి బోర్ వెల్స్ అధినేత తోటకూర రామా రావు, ఏంటీటీపిఎస్, ఏడిఈ, ఏవి. సుబ్రహ్మణ్యం కార్యక్ర మానికి అధ్యక్షత వహించారు. వి.టీ పి ఎస్ ఉద్యోగులు వి.గోపాల కృష్ణ, ఆర్. సరిత, సి హెచ్. శివశంకర్, జి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

**నీళ్లు మళ్లించే ఏపి కుట్రలు వేగమయ్యాయి**

**టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ**

**హైదరాబాద్,ఆగస్ట్1 :** గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

# ఆపరేషన్ ముస్కాన్‌తో పిల్లలకు విముక్తి

**వెట్టి, బిక్షాటనల నుంచి 644మంది బాలలకు రక్షణ**

**హైదరాబాద్,ఆగస్ట్1 :** సైబరాబాద్ పోలీసులు నిర్వహించిన 'ఆపరేషన్ ముస్కాన్ విజయవంతంగా ముగిసింది. జులై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన పోలీసులు.. మొత్తం 664 మంది చిన్నారులను రక్షించారు. వీరిలో 644 మంది బాలురు, 20 మంది బాలికలు ఉన్నారు. ఆపరేషన్ ముస్కాన్లో భాగంగా తెలంగాణకు చెందిన 162 మంది చిన్నారులను రెస్క్యూ చేయగా.. ఇతర రాష్ట్రాలకు చెందిన 502 మంది చిన్నారులను గుర్తించారు. ఆపరేషన్‌లో భాగంగా సైబరాబాద్ పోలీసులు ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. పరిశ్రమలు, కంపెనీలు, దుకాణాలు, హోటళ్లు, నిర్మాణ ప్రదేశాలు తదితర ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు. తనిఖీల్లో బాల కార్మికులు, భిక్షాటన చేస్తున్న పిల్లలను, ర్యాగ్ పికింగ్‌తో, ఇతర ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న చిన్నారులను గుర్తించి రక్షించారు. రక్షించిన చిన్నారుల వివరాలను దర్పణ్ యాప్‌లో పోలీసులు నమోదు చేశారు. తప్పిపోయిన చిన్నారులను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చే లక్ష్యంతో పోలీసులు ఆపరేషన్ ముస్కాన్ చేపట్టారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సైబరాబాద్ పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చిన్నారుల భద్రతే లక్ష్యంగా నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు సైబరాబాద్ పోలీసులు వెల్లడించారు.

# అప్పుల బాధ తట్టుకోలేక వ్యాపారి ఆత్మహత్య

**హైదరాబాద్,ఆగస్ట్1 :** నగరంలోని మల్లాపూర్ ప్రాంతంలో తీవ్ర విషాదకర సంఘటన చోటుచేసుకుంది. వ్యాపారంలో వచ్చిన నష్టాలు, రోజురోజుకూ పెరుగుతున్న అప్పుల భారం తట్టుకోలేక ఓ కూరగాయల వ్యాపారి తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. అప్పులు తీర్చే మార్గం కనిపించక తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో కిటికీ గ్రిల్‌కు చున్నీతో ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. సమాచారం అందుకున్న నాచారం పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనా స్థలంలో ఆధారాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు. తన భర్త బాధ పడటం చూడలేకపోయిన భార్య.. ఆయనకు ఆర్థికంగా సాయం చేసేందుకు తీవ్రంగా యత్నించింది. డబ్బును సర్దుబాటు చేసుకుని ఇంటికి తిరిగి వచ్చేలోపు ఈ దారుణం జరిగిపోయింది. తన భర్త అప్పుల భారం తట్టుకోలేకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నాడని నాచారం పోలీస్ స్టేషన్‌లో మృతుని భార్య ఫిర్యాదు చేసింది. చేతికి డబ్బులు అంది భర్త కష్టాలు తీరుతాయనుకున్నలోపే ఇలా ప్రాణాలు కోల్పోవడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది.

# ప్రతిభకు పదను పెడితే సాధ్యం కానిదేదీ లేదు

**కమ్యూనికేషన్ స్కిల్స్ ఎల్లవేళలా అవసరం**

**నిరంతర అధ్యయనం తోనే ఉన్నతశిఖరాలకు చేరుకుంటాం**

**బాసర విద్యార్థులతో మాజీ డిజిపి మహేందర్ రెడ్డి**

**బాసర,ఆగస్ట్1 :** గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తమ ప్రతిభకు పదును పెడితే సాధించలేనిది ఏదీ లేదని రాష్ట్ర మాజీ డీజీపీ కె. మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆర్జీయూకేటీ విశ్వవిద్యాలయంలో పీయూసీ నూతన విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ మహేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థుల్లో అపారమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభకు సరైన దిశ చూపిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. జీవితంలో ఉన్నత విజయాలను సాధించాలంటే నిరంతర అధ్యయనం, కఠిన క్రమశిక్షణ, సమయపాలన, సానుకూల దృక్పథం ఎంతో అవసరమని పేర్కొన్నారు. కేవలం పాఠ్యపుస్తకాల జ్ఞానానికే పరిమితం కాకుండా మారుతున్న కాలానికి అనుగుణంగా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, భాషా ప్రావీణ్యం, స్జబెక్టుపై లోతైన అవగాహన పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రతి అంశంపై జిజ్ఞాస, విమర్శనాత్మక ఆలోచనా విధానాన్ని అలవర్చుకుంటే విజయాన్ని సులభంగా చేరుకోవచ్చని చెప్పారు. తన విద్యార్థి దశలో ఎదుర్కొన్న అనుభవాలు, కఠోర శ్రమ, పట్టుదల, నైతిక విలువలతో కూడిన జీవనశైలే తనను ఉన్నత స్థానానికి చేర్చాయని ఆయన గుర్తు చేసుకున్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, జీవన నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతో ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డాక్టర్ మహేందర్ రెడ్డి వంటి విశిష్ట వ్యక్తుల అనుభవాలు విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, డీన్లు, అధ్యాపకులు, పరిపాలనాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యాయవాది దారుణం హత్య

**విచక్షణారహితంగా వేటకొడవళ్లతో నరికి హత్య**

**నాగర్‌కర్నూల్,ఆగస్ట్1 :** జిల్లాలో ఓ న్యాయవాది అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. పెంట్లవెల్లికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు, న్యాయవాది మల్లయ్య (55)పై దుండగులు పథకం ప్రకారం దాడి చేసి వేటకొడవళ్లతో నరికి చంపారు. ఈ ఘటన జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లయ్య పెంట్లవెల్లిలో క్లినిక్ నిర్వహిస్తూ ఆర్ఎంపీ వైద్యుడిగా, న్యాయవాదిగా జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి ఆయన క్లినిక్‌లో ఉండగా ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఆరోగ్య సమస్య ఉందని చెప్పి అక్కడికి వచ్చారు. వారిని పరిశీలిస్తున్న సమయంలో ఒక్కసారిగా మల్లయ్య కళ్లలో కారం చల్లి దాడికి పాల్పడ్డారు. అనంతరం ఆయనను క్లినిక్ నుంచి బయటకు ప్రధాన రహదారిపైకి లాక్కెళ్లి వేటకొడవళ్లతో విచక్షణారహితంగా నరికి హత్య చేశారు. తీవ్ర గాయాలతో మల్లయ్య అక్కడికక్కడే మృతిచెందారు. దాడి అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మల్లయ్య హత్య వెనుక భూ వివాదాలే ప్రధాన కారణమై ఉండొచ్చని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# యువత ఆలోచనలే మార్పునకు బాట

**సోషల్ మీడియా పాత్ర మరువలేనిది**

**ఢిల్లీలో జెన్ జీ ఆందోళనలే నిదర్శనం**

**ప్రశ్నించే గొంతుకలపై ఒత్తిళ్లు తగదు**

**పత్రికా స్వేచ్ఛపై దాడిని సహించం**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, ఆగస్ట్ 1 :** రానున్న రోజుల్లో యువత ఆలోచనలే మార్పునకు బాట కాబోతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం 'రాజ్యాంగం -- ప్రజాస్వామ్యం -- పత్రికా స్వేచ్ఛ' అనే అంశంపై ఓ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ మాట్లాడుతూ దేశంలో మీడియా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య పరిస్థితులు, సోషల్ మీడియా ప్రాధాన్యతపై కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త తరానికి సమాజంపై ఎకువ కమిట్‌మెంట్ ఉన్నదని, ఢిల్లీలో యువత ఆందోళనలే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పుడున్న పిల్లలకు దేశంపై ప్రేమ, పట్టింపు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నీట్ పేపర్ లీకేజీ అంశంలో జెన్ జీ చేపట్టిన ఆందోళనలను మీడియా పట్టించుకోకున్నా నాన్‌బయాలజిక్ అన్న వారి మెడలను యువత వంచారని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలుగా తాము చేయలేని పనిని దేశ యువతరం చేసి చూపించిందని కొనియాడారు. ప్రభుత్వాలు మీడియా మేనేజ్‌మెంట్ చేస్తే సరిపోతుందని అనుకుంటాయని, కానీ మొన్న ప్రధాని అర్ధరాత్రి ఇన్‌స్టాలో వీడియో పెట్టాల్సిన పరిస్థితిని తెచ్చారని పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన ఆందోళన వల్ల కేవలం ప్రభుత్వం మాత్రమే వణకలేదని పాలకపక్షంతో అంటకాగిన మీడియాకూ చెమటలు పట్టాయని కేటీఆర్ ఎద్దేవా చేశారు. సోషల్ మీడియా దెబ్బకు భజన మీడియా బల్బులు ఎగిరిపోయాయని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో మీడియా స్వేచ్ఛ పూర్తిగా హరిస్తున్నారని, మీడియా సంస్థలు తమ ఉనికిని కాపాడుకోవడానికి తీవ్రంగా ఊగిసలాడాల్సిన పరిస్థితులు వచ్చాయని కేటీఆర్ తెలిపారు.

## సోషల్ మీడియానే కీలకం

డిజిటల్ యుగంలో వార్తల వేగం కంటే విశ్వసనీయతే ముఖ్యమని, సోషల్ మీడియా లేకపోతే ప్రభుత్వాల్లో ఎలాంటి చలనం వచ్చేది కాదని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా రెండు వైపులా పదును ఉన్న కత్తి లాంటిదని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారాన్ని (ఫేక్ న్యూస్) ఎప్పటికప్పుడు ఫ్యాక్ట్ చెక్ చేసి ప్రజలకు నిజాలు చేరవేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో ఒక రీట్వీట్ చేసినందుకు నల్ల బాలు అనే వ్యక్తిని 15 రోజులు జైల్లో పెట్టారని కేటీఆర్ గుర్తుచేశారు. లగచర్ల దాడిలో రైతులపై కేసులు పెడితే ఏ మీడియా రాయలేదని ఆయన మండిపడ్డారు. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో అంతే నష్టం కూడా ఉంటుందని తెలిపారు. ఫేక్ న్యూస్ కొందరి తలరాతలు మారుస్తుందని, ఈ విషయంలో అందరం బాధితులమేనని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో కొందరు పనిగట్టుకొని తమ ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేశారని కేటీఆర్ మండిపడ్డారు. ప్రగతి భవన్‌లో 152 బెడ్‌రూమ్‌లు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేశారని, ఇప్పుడు అందులో ఉంటున్న మంత్రులే ఎన్ని రూమ్‌లు ఉన్నాయో తెలుపాలని కోరారు. అలాగే రూ. 84 వేల కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని చిత్రీకరించారని, సినిమా ప్రముఖుల ఫోన్లు ట్యాపింగ్ చేశారంటూ ఆరోపణలు గుప్పించారని ఆవేదన వ్యక్తంచేశారు.

## కార్పొరేట్ శక్తుల చేతుల్లో మీడియా

ప్రధాన మీడియా అంతా కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయి వ్యాపార ధోరణిలో నడుస్తున్నదని పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మీడియా పనిచేయాలని సూచించారు. కేంద్రంలోని బీజేపీ శ్రీరాముడు, అయోధ్య రామాలయం అంశాలను రాజకీయాల కోసం వాడుకుంటున్నదని మండిపడ్డారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలే అంతిమ విజేతలని పేర్కొన్నారు. ఎవరైనా సరే భావ ప్రకటనా స్వేచ్ఛను, కమ్యూనిస్టు భావ జాలాన్ని అణచివేయడం సాధ్యం కాదని తెలిపారు. ప్రభుత్వాలు పత్రికలపై ఎన్ని ఆంక్షలు విధించినా, వామపక్ష పత్రికలు ప్రజాస్వా మ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి నిరంతరం పోరాడుతున్నాయని తెలిపారు. పత్రికా స్వేచ్ఛ ప్రమాదంలో పడిందని, కొన్ని కార్పొరేట్ మీడియా సంస్థలు వాస్తవాలను వక్రీకరిస్తూ వార్తలు ప్రసారం చేస్తున్నాయని సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. ఎన్నికలు నిర్వహించడం మాత్రమే ప్రజాస్వామ్యం కాదని, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా పాలన సాగినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం ఉం టుందని చెప్పారు. అధికారంలోకి రావడానికి పాలక పార్టీలు అన్ని మార్గాలను ఉపయోగిస్తున్నాయని, ప్రజల భాగస్వామ్యం లేని పరిపాలనను ప్రజాస్వామ్యంగా చెప్పలేమమని అన్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, పత్రికా స్వేచ్ఛ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. అసమానతలు తొలగి సమానత్వం సిద్ధించేలా పత్రికలు ప్రజల గొంతుకగా నిలువాలని పిలుపునిచ్చారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

**అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ**

**పేదల భూములు కాజేసిన వారిని వదిలిపెట్టం**

**నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదు**

**భూముల ధరల సవరణతో ఆదాయం 20శాతం వరకు పెరుగుదల**

**త్వరలో అసైన్డ్ భూములపై సమగ్ర విధాన నిర్ణయం**

**కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**హైదరాబాద్,ఆగస్ట్1 :** ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు. కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా

లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్దిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ. 13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

# గ్రూప్ నోటిఫికేషన్ రాకపోవడంపై మనస్తాపం

**ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ యువకుడు**

**ఖమ్మం,ఆగస్ట్1 :** గ్రూప్స్ నోటిఫికేషన్ రావడం లేదని యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ముదిగొండ మండలంలో కలకలం రేపింది. యువతకు ఉద్యోగాలు హామీతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. కాలయాపన చేస్తుండడంతో విసిగిపోయిన న్యూ లక్ష్మీపురంవాసి గడ్డం వేణు కుమార్ ఎలుకల మందు, ఇతర మాత్రలు తీసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. ప్రస్తుతం ఐసీయూలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న అతడు తాను ఎందుకు ఆత్మహత్యకు ప్రయత్నించాడో సూసైడ్ లేఖలో వెల్లడించాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం ముత్తారం శివారులోని ప్లలె చెరువులోని మిషన్ భగీరథ ప్లాంట్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న వేణు కుమార్ పీజీ వరకూ చదివాడు. గత అయిదేళ్లుగా గ్రూప్స్ కోసం ప్రిపేర్ అవుతున్నాడు. ప్రతి రోజు ఎ÷-లాంటు వద్దకు వెళ్లి.. పని చూసుకుంటూ.. అక్కడే చదువుకుని సాయంత్రం ఇంటికి వస్తాడు. రోజులానే శనివారం కూడా ఇంట్లో నుంచి వెళ్లాడు. అయితే.. సాయంత్రం సమయంలో నిరుద్యోగుల వాట్సాప్ గ్రూప్‌లో సూసైట్ నోట్ పోస్ట్ చేసి అతడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గ్రూపులో ఉన్నవారు అప్రమత్తమై వెంటనే అతడి తండ్రికి సమాచారం ఇవ్వగా.. వెళ్లి చూసేసరికి వేణు అపస్మారక స్థితిలో ఉన్నాడు. హుటాహుటిన అతడిని వైద్య చికిత్స నిమిత్తం ఖమ్మంలో ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వేణు ఆత్మహత్యకు ప్రయత్నించిన చోట ఎలకల మందు, గుర్తు తెలియని మాత్రలను గుర్తించారు. ప్రస్తుతం ఐసీయూలో ఉన్న వేణు ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. గ్రూప్ నోటిఫికేషన్ ఇవ్వడంలేదని మనస్తాపానికి గురై తను ఆత్మహత్యాయత్నం చేశానని సూసైడ్ లేఖలో వేణు కుమార్ వెల్లడించాడు.

# స్వేచ్ఛ అంటే ఇష్టం వచ్చినట్లు చేయడం కాదు

**సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ముఖ్యమే**

**చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి**

**జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్య**

**దోవల్‌కు అమిత్ షా చేతుల మీదుగా తిలక్ జాతీయ పురస్కారం అందచేత**




**ముంబై:** ఇటీవల దేశంలో యువత చేపట్టిన నిరసనలపై జాతీయ భద్రతా సలహాదారు, ఇండియన్ జేమ్స్ బాండ్ అజిత్ దోవల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. స్వేచ్ఛ అంటే ఇష్టమొచ్చింది చేయడం కాదని యువతకు చురకలటించారు. స్వేచ్ఛతో పాటు సమాజం, దేశం పట్ల బాధ్యతలు కూడా ఉంటాయని యువత గుర్తుంచుకోవాలని హితవు పలికారు. స్వేచ్ఛ, నిరసన తెలిపే హక్కు చట్టబద్ధమైన పరిధిలోనే ఉండాలని నొక్కి చెప్పారు. ప్రజాస్వామ్యంలో శాంతిభద్రతలను కాపాడటం, చట్టాన్ని గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి అని గుర్తు చేశారు. స్వేచ్ఛను ఇష్టానుసారంగా ఏమైనా చేసే అనియంత్రిత హక్కుగా భావించవద్దని యువతను హెచ్చరించారు. దేశ భద్రత, ఇంటెలిజెన్స్ రంగాలలో చేసిన అసమాన సేవలకు గాను అజిత్ దోవల్ ప్రతిష్టాత్మక లోకమాన్య తిలక్ జాతీయ పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం మహారాష్ట్రలోని పుణెలో జరిగిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా దోవల్ ఈ అవార్డు అందుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ 106వ వర్ధంతి సందర్భంగా లోకమాన్య తిలక్ స్మారక్ ట్రస్ట్ ఈ పురస్కారాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో ఉద్యమకారులు చేసిన త్యాగాలను యువ భారతీయులు స్మరించుకోవాలని సూచించారు. భారతదేశ జాతీయ చైతన్యాన్ని తీర్చిదిద్దడంలో తిలక్ పోషించిన పాత్ర.. ఆయన జీవితం నుంచి యువతరం స్ఫూర్తి పొందాలని కోరారు. నీట్ యూజీ 2026 క్వశ్చన్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన విషయం తెలిసిందే. నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ చలో పార్లమెంట్?కు పిలుపునిచ్చింది. అఅయితే, ఈ చలో పార్లమెంట్ కార్యక్రమం తీవ్ర హింసాత్మకంగా మారింది. యువత నిరసనలను అణిచివేసేందుకు పోలీసులు దమనకాండ కొనసాగించారు. యువతపై లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్, పె÷-లలెట్ గన్స్ ఉపయోగించారు. కొన్ని చోట్ల పోలీసుల బలప్రయోగంపై యువత తిరగబడ్డారు. దీంతో సీజేపీ తలపెట్టిన చలో పార్లమెంట్ తీవ్ర హింసాత్మకంగా మారింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ప్రతిపక్షాలు కూడా విద్యార్థుల దాడిని తీవ్రంగా ఖండించాయి. యువత, ప్రతిపక్షాల నుంచి ఒత్తిడి పెరగడంతో ధర్మేంద్ర ప్రధాన్ విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన స్థానంలో మరో కేంద్రమంత్రి ప్రహ్లోద్ జోషి తాత్కాలికంగా విద్యాశాఖ బాధ్యతలు చేపట్టారు.

# పేపర్ లీకేజీ బిల్లుకు చట్టబద్ధత

**పార్లమెంట్ ఆమోదించిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం**

**న్యూఢిల్లీ :** దేశంలో పేపర్ లీకేజీలను అరికట్టేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యాంటీ పేపర్ లీక్ అమెండ్‌మెంట్ బిల్లును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శనివారం ఆమోదించారు. దీంతో ఇకపై ఈ బిల్లు చట్టంగా అమలులోకి రానుంది. 'పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026' పేరుతో రూపొందిన ఈ బిల్లును ఈ వారంలోనే పార్లమెంట్ ఆమోదించింది. అటు లోక్‌సభలో చర్చ అనంతరం ఆమోదం పొందగా, మరుసటి రోజు రాజ్యసభలో కూడా ఆమోదం లభించింది. దీంతో వెంటనే ఈ బిల్లు ఆమోదం కోసం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వద్దకు పంపింది ప్రభుత్వం. ఇటీవల నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా సీజేపీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన ఆందోళన గురించి తెలిసిందే. ఈ ఉద్యమం నేపథ్యంలో కేంద్రం పేపర్ లీకేజీలను అరికట్టేలా కొత్త బిల్లును తీసుకొచ్చింది. ఇదే అంశంలో 2024లో తెచ్చిన బిల్లుకు సవరణలు తెస్తూ కొత్త బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లును కాంగ్రెస్ సహా అనేక ప్రతిపక్షాలు వ్యతిరేకించాయి. ఈ బిల్లు ద్వారా పూర్తిస్థాయిలో పేపర్ లీకేజీలను అరికట్టలేమని ప్ర తిపక్షాలు వ్యాఖ్యానించాయి. అయితే, పేపర్ లీకేజీలను అడ్డుకునేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందువల్లే కొత్త బిల్లును రూపొందించామని కేంద్రం సమర్థించుకుంది. కొత్త బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే కఠిన శిక్షలు, జరిమానాలు విధిస్తారు. ఈ బిల్లులోని ప్రధానాంశాలివి. పేపర్ లీకేజీ కేసులను విచారించేందుకు ప్రతి రాష్ట్రంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేస్తారు. 90 రోజుల్లోనే విచారణ పూర్తి చేసి, శిక్షలు విధించేలా ఈ కోర్టులు నిరంతరం పని చేస్తాయి. పాత బిల్లు ప్రకారం పేపర్ లీకేజీకి పాల్పడితే వ్యక్తిగతంగా రూ.10 లక్షల వరకు జరిమానా విధించేవారు. కొత్త బిల్లు ప్రకారం రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. ఒకవేళ సంస్థలు, వ్యవస్థీకృతంగా నేరానికి పాల్పడితే రూ.10 కోట్ల వరకు జరిమానా విధిస్తారు. అలాగే, గతంలో గరిష్టంగా మూడేళ్ల నుంచి ఐదేళ్ల వరకు శిక్ష విధించేవారు. ఇప్పుడు ఐదు నుంచి పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ఇంతకుముందు కేంద్ర దర్యాప్తు సంస్థలు పేపర్ లీకేజీ కేసులపై విచారణ జరిపేది. కానీ, ఇకపై స్పెషల్ టాస్క్‌ఫోర్స్ టీంలు ఈ కేసుల్ని విచారిస్తాయి. గతంలో పేపర్ లీకేజీ కేసుల విచారణకు కాల పరిమితి అంటూ లేదు. కొత్త బిల్లు ప్రకారం ఈ కేసుల విచారణను రెండు నెలల్లో పూర్తి చేయాలి.

# ఈ యేడు తిరుమలలో రెండు బ్రహ్మోత్సవాలు

**సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో వరుసగా నిర్వహణ**



**తిరుమల :** తిరుమలలో ఈ ఏడాది రెండు బ్రహ్మోత్సవాలు భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో పరవశింప చేయనున్నాయి. సెప్టెంబర్ 15 నుంచి 23 వరకు నవాహ్నిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు, అక్టోబర్ 12 నుంచి 20 వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించ నున్నారు. సెప్టెంబర్ 14వ తేదీ సాయంత్రం అంకురార్పణతో వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతి రోజు ఉదయం 8 నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 7 గంటల నుంచి 9 గంటల వరకు వాహన సేవలు ఉంటాయి. ఈ మేరకు టిటిడి భారీగా ఏర్పాట్లు చేస్తోంది. సెప్టెంబర్ 15న సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి 9 గంటలకు పెద్ద శేష వాహనం ఉంటుంది. 16న ఉదయం 8 గంటలకు చిన్న శేష వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు హంస వాహనం ఉంటుంది. 17న ఉదయం 8 గంటలకు సింహ వాహనం, రాత్రి 7 గంటలకు ముత్యపు పందిరి వాహనం నిర్వహిస్తారు. 18న ఉదయం 8 గంటలకు కల్పవృక్ష వాహనం, రాత్రి 7 గంటలకు సర్వ భూపాల వాహనం, 19న ఉదయం 8 గంటలకు మోహినీ అవతారం, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 11:30 గంటల వరకు గరుడ వాహనం నిర్వహిస్తారు. 20న ఉదయం 8 గంటలకు హనుమంత వాహనం, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ రథం, రాత్రి 7 గంటలకు గజ వాహనం నిర్వహిస్తారు. 21న ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనం, మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల వరకు స్నపనం, రాత్రి 7 గంటలకు చందప్రభ వాహనం, 22న ఉదయం 7 గంటలకు రథోత్సవం, రాత్రి 7 గంటలకు అశ్వ వాహనం, 23న ఉదయం 6 నుంచి 9 వరకు చక్రస్నానం, రాత్రి ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. బ్రహ్మోత్సవాల్లో సిఫారసు లేఖలను అనుమతించరు.

# వీసా బాండ్ కొనసాగించనున్న అమెరికా

**గరిష్ఠ బాండ్ పరిమితిని 20 వేల డాలర్లకు పెంపు**

**బాండ్ పరిధిలో భారత్ లేకపోవడంతో ఊరట**




**వాషింగ్టన్ :** గతంలో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టిన వీసా బాండ్ విధానాన్ని కొనసాగించేందుకు అమెరికా విదేశాంగ శాఖ నిర్ణయించింది. శాశ్వత ప్రాతిపదికన ఈ విధానాన్ని అమలు చేసేందుకు నిర్ణయించింది. గతంలో నిర్వహించిన పైలట్ ప్రాజెక్టు విజయవంతం కావడంతో అమెరికా విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. విజిటర్ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు ముందుగా 15 వేల డాలర్ల వరకూ బాండ్ సమర్పించాలంటూ ఏడాది క్రితం అమెరికా ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని తీసుకొచ్చింది. బీ-1 (బిజినెస్), బీ-2 (టూరిస్ట్) వీసాలకు దరఖాస్తు చేసుకునే వారు ఈ బాండ్ సమర్పించాల్సి ఉంటుంది. దరఖాస్తుదారులు ఈ బాండ్ సమర్పించాలా? వాద్దా? అనేది కాన్సులార్ ఆఫీసర్లు నిర్ణయిస్తారు. వీసా గడువులోపు విదేశీయులు అమెరికాను వీడితే ఈ మొత్తాన్ని తిరిగిచ్చేస్తారు. లేకపోతే డబ్బును కోల్పోవాల్సి ఉంటుంది. అక్రమ వలసలను నిరోధించేందుకు అమెరికా ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది. పైలట్ ప్రాజెక్టులో భాగంగా దరఖాస్తుదారులు 5 వేలు, 10 వేలు లేదా 15 వేల డాలర్ల బాండ్స్‌ను సమర్పించేవారు. ప్రస్తుతం అమలు చేయనున్న విధానంలో మాత్రం 5 వేల బాండ్ ఆప్షన్‌ను అమెరికా తొలగించింది. అంతేకాకుండా, గరిష్ఠ బాండ్ పరిమితిని 20 వేల డాలర్లకు పెంచింది. ఏడాది పాటు పైలట్ ప్రాజెక్టు ఫలితాలను పరిశీలించిన అనంతరం ఈ విధానాన్ని శాశ్వతంగా కొనసాగించేందుకు అమెరికా విదేశాంగ శాఖ నిర్ణయించింది. ఆగస్టు 3 నుంచి ఇది అమల్లోకి రానుంది. మొత్తం 50 దేశాల వారికి ఈ బాండ్ విధానం వర్తిస్తుందని అమెరికా తెలిపింది. అయితే, ఈ జాబితాలో భారత్ లేకపోవడంతో ఇండియన్స్‌కు ఉపశమనం దక్కింది. అయితే, ఈ విధానాన్ని వలసదారుల హక్కుల కార్యకర్తలు, సంస్థలు మాత్రం విమర్శిస్తున్నాయి. బాండ్ భారంగా మారి అర్హులైన వారు అమెరికాకు దూరమయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నాయి.

# రాహుల్‌పై ఎఫ్ఐఆర్

**చందా చోరీ స్కిట్‌పై ఆక్షేపణ**

**సనాతన ధర్మాన్ని అవమానించారు.**

**వారణాసి పోలీసులకు సాధువుల ఫిర్యాదు**

**వారణాసి:** లోకసభలో ప్రతిప క్షనేత రాహుల్ గాంధీ, స్వతం త్ర ఎంపీ పప్పు యాదవ్. సమాజ్వాదీ పార్టీ ఎంపీ అవధేశ్ ప్రసాద్పీ వారణాసి పోలీసులు కేసు నమోదు చేశారు. అయోధ్య రానుమం దిర విరాళాల దొంగతనం అంశంపై పార్లమెంట్ ఆవరణలో ప్రతిపక్షాలు చేసిన స్కిట్ సనాతన ధర్మాన్ని అవమానించిందని, హిందూ మత భావాలను దెబ్బతీసిందని సాధువులు ఫిర్యాదు చేయడంతో ఈ చర్య తీసుకున్నారు.జూలై 31న పార్లమెంట్ మకర ద్వారం వద్ద ఇండియా కూటమి ఎంపీలు నిరసన తెలిపారు. పూర్ణియా స్వతంత్ర ఎంపీ రాజేష్ రంజన్ ఆలియాస్ పప్పుయాదవ్ కాషాయ వస్త్రాలు ధరించి పూజారి పాత్రలో నటించారు. చేతిలో రాముని చిత్రం పట్టుకుని హుండీల ముందు కూర్చున్నారు. ప్రతిపక్ష ఎంపీలు భక్తులుగా వచ్చి హుండీల్లో డబ్బులు వేశారు. రాహుల్ గాంధీ కూడా ఈ స్కిట్లో పాల్గొని డబ్బులు వేశారు. అయితే పప్పుయాదవ్ ఆ డబ్బులను తన జేబులో పెట్టుకుని హుండీలను తీసుకొని పారిపోయినట్లు నటించారు. ఈ స్కిట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. సాధువులు దీన్ని సనాతన ధర్మం, కాషాయ వర్ణం. రాముని అవమానంగా భావించారు. పటల్పురి మఠాధీశులు జగద్గురు బాలక్ దాస్ నేతృత్వంలోని సాధువులు వారణాసి కొత్వాలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కాషాయ వస్త్రాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించి మత భావాలను గాయపరిచారని ఆరోపించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఆగస్టు 1న కేసు నమోదైంది. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద రాహుల్ గాంధీ, పప్పు యాదవ్, ఆపదేశ్ ప్రసాదలపై కేసు నమోదు చేశారు. కాశీ జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌరవ్ బన్సాల్ ఈ వివరాలు తెలిపారు.

# డీలిమిటేషన్‌తో తమిళనాడుకు మోసం

**ప్రజాస్వామిక హక్కులు దూరం చేసే యత్నం**

**విపక్షనేత రాహుల్ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ :** నియోజకవర్గ పునర్విభజన బిల్లును కేంద్రం మరోసారి పార్లమెంటు ముందుకు తీసుకురానుందన్న వార్తల నడుమ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. డీలిమిటేషన్‌ను తమిళనాడు ప్రజాస్వామిక హక్కులను దూరం చేసే కుట్రగా అభివర్ణించారు. తమిళనాడును బలహీనపరిచేలా బిల్లును రూపొందించారని అన్నారు. ఈ బిల్లును వీగిపోయేలా చేయాలని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు పిలుపునిచ్చారు. బిల్లుకు మద్దతు ఇవ్వడమంటే తమిళనాడుకు ద్రోహం చేయడమేనని అన్నారు. తమిళనాడు వ్యక్తులు ఎవరూ ఈ బిల్లుకు మద్దతు ఇవ్వకూడదని అన్నారు. ప్రతి వ్యక్తీ బిల్లును వ్యతిరేకించాలని అన్నారు. ప్రతి తమిళపార్టీ, జాతీయ పార్టీ బిల్లు వీగిపోయేలా చేయాలని కోరారు. ఇటీవల పశ్చిమబెంగాల్, మహారాష్ట్రలోని పరిణామాల నేపథ్యంలో పార్లమెంటులో ఎన్డీయే బలం పెరిగిందన్న వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం మరోసారి మహిళా రిజర్వేషన్, నియోజకవర్గ పునర్ విభజన బిల్లులను పాస్ చేయించుకునేందుకు ప్రయత్నించవచ్చున్న కామెంట్స్ వినిపించాయి. ఇటీవల కాంగ్రెస్‌తో విభేదాల నేపథ్యంలో డీఎంకే కూడా బిల్లు విషయంలో మెత్తబడే అవకాశం ఉందన్న వార్తలు వచ్చాయి. ఈ విషయమై ఇటీవల డీఎంకే నేత టీకేఎస్ ఈలంగోవన్ మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్‌తో పునర్ విభజనకు లంకె పెట్టి బిల్లు పాస్ చేయించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అన్నారు. ఈ విషయంలో పలు పార్టీలు రకరకాల సూచనలు ఇచ్చాయని, అయితే, డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల సీట్లపై ప్రభావం పడకూడదని అన్నారు.

# క్షమాపణలు కాదు... కేసుల ఎత్తివేతపై మాట్లాడండి

**ప్రధాని మోడీ క్షమాపణలపై అభిజిత్ దీప్కే ప్రశ్నలు**

**న్యూఢిల్లీ :** విద్యార్థులను క్షమిస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించిన నేపథ్యంలో, కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 'రీల్‌లో మాత్రమే క్షమిస్తారా? లేక విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఉపసంహరించుకుంటారా?' అంటూ ఆయన సోషల్ మీడియా ద్వారా ప్రశ్నించారు. ఇటీవల ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన విద్యార్థుల నిరసనల్లో, కొందరు ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటనపై ప్రధాని స్పందిస్తూ, ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో విడుదల చేశారు. తనను, తన తల్లిని దూషించిన వారిని తాను క్షమిస్తున్నానని, వారిని శిక్షించడం కంటే సరైన మార్గంలో నడిపించడం సమాజ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. వీడియోపై స్పందించిన అభిజీత్ దిప్కే, 'క్షమించామని చెప్పడం సరిపోదు. విద్యార్థులపై నమోదైన కేసులను కూడా ఎత్తివేస్తారా?' అని ప్రశ్నించారు. అలాగే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక కెమెరామెన్‌పై అనుచిత పదజాలం ఉపయోగించిన వీడియోను ప్రస్తావిస్తూ, 'ఈ దేశంలో రెండు రకాల చట్టాలా? యువతకు ఒకటి, అధికార పార్టీకి మరొకటా?' అని విమర్శించారు. కాగా, ప్రధానమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఆరోపణలతో నోయిడాకు చెందిన ఓ బాలికపై కేసు నమోదైంది (ఏజీనిబిజీస ఓజీనిబిజీస ÷ఔసనీబిఃబబి). తాజాగా ఆమె వీడియో విడుదల చేసి దేశ ప్రజలకు, ప్రధానమంత్రికి క్షమాపణలు చెప్పింది. తాను చేసిన వ్యాఖ్యలపై పశ్చాత్తాపం వ్యక్తం చేసింది. కాగా, నిరసనలో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన కేసుల విషయంలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై ఆసక్తి నెలకొంది.

# ఉగ్రకుట్ర భగ్నం.. జైషే మహమ్మద్ నెట్‌వర్క్‌లోని కీలక పాత్రధారి అరెస్ట్

పశ్చిమ బెంగాల్ పోలీసు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ (ుుఖీ) ఉగ్ర కుట్రను భగ్నం చేసింది. ఇటీవలే అరెస్టయిన జైషే మహమ్మద్ (జీవవీ) అనుమానిత ఉగ్రవాది మహమ్మద్ హమీమ్ మోండల్ స్నేహితురాలు అర్పిత సర్కార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. శుక్రవారం అర్ధరాత్రి జార్ఖండ్‌లోని సాహెబ్‌గంజ్‌లో ఎస్టీఎఫ్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఆమెను పశ్చిమ బెంగాల్‌లోని బర్ధమాన్‌కు తరలించారు.అనుమానిత ఉగ్రవాది హమీమ్ మోండల్‌ను గురువారం బర్ధమాన్ పట్టణంలోని ఒక పెద్ద ఇంట్లో ఎస్టీఎఫ్ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు చెందిన ఐఎస్ఐ (×ూ×) మద్దతుతో పనిచేస్తున్న ఒక పెద్ద ఉగ్ర నెట్‌వర్క్‌లో హమీమ్ కీలక పాత్ర పోషిస్తున్నాడని అధికారులు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లోని బీజేపీ నాయకులతో పాటు పలువురు ముఖ్యమైన వీఐపీల సమాచారాన్ని సేకరించడం వారి టార్గెట్. దీని కోసం కొత్త వారిని రిక్రూట్‌మెంట్‌లో చేర్చుకోవడం, రాష్ట్రంలో ఉగ్ర కార్యకలాపాలకు ప్రణాళికలు రచించేందుకు సిద్ధమయ్యారు. దర్యాప్తులో భాగంగా హమీమ్, అర్పితల మధ్య క్రమం తరచూ జరిగిన వాట్సాప్ సంభాషణల (ఔష్ట్రఘ్రాూజూజూ జష్ట్రఘ్రం) వివరాలను అధికారులు సేకరించారు. పశ్చిమ బెంగాల్‌లోని కీలకమైన రాజకీయ నాయకులతో సంబంధాలు ఏర్పరచుకోవడానికి, వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడానికి హమీమ్ ఈమెను ఒక సాధనంగా వాడుకున్నట్లు ఎస్టీఎఫ్ గుర్తించింది. అరెస్టు అనంతరం ఇద్దరినీ విచారిస్తున్న పోలీసులు, ఈ నెట్‌వర్క్‌తో సంబంధం ఉన్న మరికొందరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# కామన్వెల్త్ క్రీడల్లో భారత్ జోరు..


**కామన్వెల్త్ పారా షాట్‌పుట్‌లో సోమన్ రాణాకు స్వర్ణం, శుభంకు రజతం**

**ఈ విభాగంలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణం, డబుల్ పోడియం విజయం**

**మహిళల 57 కేజీల బాక్సింగ్‌లో జైస్మిన్‌కు స్వర్ణ పతకం**

**ఫైనల్‌లో 5-0 తేడాతో ఏకపక్ష విజయం సాధించిన జైస్మిన్**






గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో శనివారం భారత్‌కు చిరస్మరణీయంగా నిలిచింది. పారా అథ్లెటిక్స్, బాక్సింగ్‌లో భారత క్రీడాకారులు అద్భుత ప్రదర్శనతో స్వర్ణ పతకాలు సాధించి త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించారు. పారా షాట్‌పుట్‌లో సోమన్ రాణా స్వర్ణం, శుభం జుయల్ రజత పతకం గెలిచి చరిత్ర సృష్టించగా, బాక్సింగ్‌లో జైస్మిన్ తమ పంచ్ పవర్‌తో పసిడిని ముద్దాడింది.

## పారా అథ్లెటిక్స్‌లో చారిత్రక విజయం

పురుషుల షాట్‌పుట్ ఎఫ్57 విభాగంలో భారత పారా అథ్లెట్లు అసాధారణ ప్రతిభ కనబరిచారు. సోమన్ రాణా స్వర్ణం సాధించగా, శుభం జుయల్ రజత పతకాన్ని గెలుచుకున్నారు. కామన్వెల్త్ గేమ్స్ చరిత్రలో ఈ విభాగంలో భారత్‌కు ఇదే తొలి స్వర్ణ పతకం కాగా, ఒకే ఈవెంట్‌లో స్వర్ణ, రజత పతకాలు (డబుల్ పోడియం) సాధించడం కూడా ఇదే మొదటిసారి. సోమన్ రాణా తన రెండో ప్రయత్నంలో 13.40 మీటర్ల దూరం విసిరి స్వర్ణాన్ని ఖాయం చేసుకున్నాడు. ఆ తర్వాత ఏ అథ్లెట్ కూడా ఈ మార్కును దాటలేకపోయాడు. మరోవైపు, శుభం జుయల్ తన ఆరో, చివరి ప్రయత్నంలో 13.28 మీటర్లు విసిరి అనూహ్యంగా రెండో స్థానానికి దూసుకొచ్చి రజత పతకాన్ని సొంతం చేసుకున్నాడు. కామెరూన్‌కు చెందిన సెడ్రిక్ ఇడ్రిస్ (12.57 మీ) కాంస్యంతో సరిపెట్టుకున్నాడు.

ఈ విజయం వెనుక ఇద్దరు అథ్లెట్ల స్ఫూర్తిదాయక ప్రయాణం ఉంది. 2006లో జమ్మూ కాశ్మీర్‌లో ల్యాండ్ మైన్ పేలుడులో తీవ్రంగా గాయపడిన భారత సైనికుడు సోమన్ రాణా, పట్టుదలతో పారా అథ్లెట్‌గా మారి దేశానికి కీర్తి తెచ్చిపెట్టాడు. మరోవైపు, ఆర్మీ అధికారి కావాలనుకున్న శుభం, 2022లో ఒక ప్రమాదంలో కాలు కోల్పోయి, పారా క్రీడల వైపు మళ్లి అతి తక్కువ కాలంలోనే కామన్వెల్త్ పతక విజేతగా నిలిచాడు.

## బాక్సింగ్‌లో ప్రీతి, జైస్మిన్ స్వర్ణ ఘనత

మరోవైపు, బాక్సింగ్ లో జైస్మిన్ అద్భుత విజయాన్ని నమోదు చేసి భారత శిబిరంలో ఆనందాన్ని రెట్టింపు చేసింది. జైస్మిన్ మహిళల 57 కేజీల విభాగం ఫైనల్‌లో ఉత్తర ఐర్లాండ్‌కు చెందిన మిచెలా వాల్ష్‌పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మొదటి రౌండ్ నుంచే పదునైన పంచ్‌లు, అద్భుతమైన ఫుట్‌వర్క్‌తో ప్రత్యర్థిపై విరుచుకుపడింది. మూడు రౌండ్ల పాటు సాగిన ఈ పోరులో జైస్మిన్ 5-0 తేడాతో ఏకగ్రీవ నిర్ణయంతో ఘన విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఐదుగురు జడ్జీలు ఏకగ్రీవంగా ఆమెకే ఓటు వేయడం ఆమె ఆధిపత్యానికి నిదర్శనం. అంతకుముందు, బాక్సింగ్‌లో భారత క్రీడాకారిణి ప్రీతి పవార్ 54 కిలోల కేటగిరీలో అద్భుత విజయంతో పసిడి పతకం అందుకోవడం తెలిసిందే.

# విండీస్ టీమ్‌లో భగ్గుమన్న విభేదాలు!



వెస్టిండీస్ హెడ్ కోచ్ డారెన్ సామీపై ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తానేం డారెన్ సామీ తొత్తును కాదని, వెస్టిండీస్ ఆటగాడినని స్పష్టం చేశాడు. వ్యక్తిగత కక్షతో తన గురించి అవాస్తవాలు మాట్లాడటం డారెన్ సామీకి తగదని హితవు పలికాడు. తన గురించి అన్నీ తెలిసి కూడా ఎందుకు అసత్యాలు మాట్లాడాడో అర్థం కావడం లేదన్నాడు.డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వెస్టిండీస్ రెండు టెస్టుల సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ సిరీస్‌కు అల్జారీ జోసెఫ్ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతోనే అల్జారీ జోసెఫ్ ఈ సిరీస్ ఆడటం లేదని వెస్టిండీ క్రికెట్ బోర్డు ప్రకటించింది. కానీహెడ్ కోచ్ డారెన్ సామీ మాత్రం భిన్నమైన కారణాన్ని చెప్పాడు. అల్జారీ జోసెఫ్ ఉద్దేశపూర్వకంగానే జట్టు సెలెక్షన్‌కు దూరంగా ఉన్నాడని, పాకిస్థాన్‌తో ఆడటానికి అతను నిరాకరించాడని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ మీడియాతో పాటు అభిమానులు అల్జారీ జోసెఫ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన అల్జారీ జోసెఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్‌కు ముందు నేను మా హెడ్ కోచ్‌తో మాట్లాడాను. విండీస్ బోర్డుతో కూడా చర్చించాను. ఆ సమయంలోనే బోర్డు నేను వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యానని ప్రకటించింది. అన్ని విషయాలు తెలిసి కూడా సామీ అలా ఎందుకు చెప్పాడో నాకు అర్థం కావడం లేదు. అతని వ్యాఖ్యలు ఎక్కడికి దారితీస్తాయో నాకు తెలుసు. నా గురించి తెలిసి కూడా ఇలా మాట్లాడటం ఎందుకు? నిజానికి ఈ ఏడాది నేను ఆటకు దూరంగా ఉన్నా. కండరాల నొప్పి కారణంగా నా శరీరం సహకరించడం లేదు. టెస్ట్ ఫార్మాట్ ఆడేందుకు నేను ఏ మాత్రం సిద్ధంగా లేను. ఇవన్నీ తెలిసి కూడా సామీ నాకు వ్యతిరేకంగా మాట్లాడాడు. ఇలా సమయం, సందర్భం లేకుండా ఎలా మాట్లాడుతారు? నేను ప్రొఫెషనల్‌క్రికెటర్‌ను. నా పనిని నేను చేసుకుంటా. నేను వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా.నేనేం డారెన్ సామీ తొత్తును కాదు. కాబట్టి ఈ వ్యాఖ్యలతో నాకు ఒరిగేదేం లేదు. అయినా నేనేం జట్టు సభ్యులను స్నేహితులుగా మార్చుకునేందుకు ఆడటం లేదు. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఎవర్నీ పట్టించుకోకుండా నా బాధ్యతనే నేను నిర్వర్తిస్తాను.'అని అల్జారీ జోసెఫ్ పేర్కొన్నాడు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు వెస్టిండీస్ క్రికెట్‌లోని విభేదాలను బయటపెట్టాయి. వెస్టిండీస్, పాకిస్థాన్ మధ్య రెండో టెస్ట్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

# ఒకప్పటి ఫాస్ట్ బౌలర్.. ఇప్పుడు జావెలిన్ ఛాంపియన్.. నీరజ్‌ను ఓడించిన పతిరగే!

కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు ఊహించని షాక్ తగిలింది. పురుషుల జావెలిన్ త్రో ఫైనల్స్‌లో శ్రీలంకకు చెందిన రుమేశ్ పతిరగే సంచలన ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. పతిరగే 89.75 మీటర్ల దూరం జావెలిన్ విసిరి పసిడిని ముద్దాడగా, నీరజ్ చోప్రా ఈ సీజన్‌లో తన అత్యుత్తమ ప్రదర్శన (85.83 మీటర్లు) చేసినప్పటికీ రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇదే ఈవెంట్‌లో మరో భారత అథ్లెట్ యశ్‌వీర్ సింగ్ 85.41 మీటర్ల త్రోతో కాంస్య పతకం సాధించి, భారత్‌కు డబుల్ పోడియం ఫినిష్ అందించాడు. ఈ సీజన్‌లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న పతిరగే విజయం క్రీడా విశ్లేషకులను పెద్దగా ఆశ్చర్యపరచలేదు. ఈ ఏడాది రోమ్ డైమండ్ లీగ్‌లో 90 మీటర్ల మార్కును దాటిన తొలి అథ్లెట్‌గా నిలిచిన పతిరగే, 92.62 మీటర్లతో ప్రపంచంలోనే అత్యుత్తమ త్రో నమోదు చేసి ఉన్నాడు.

## క్రికెటర్ నుంచి జావెలిన్ ఛాంపియన్‌గా..

రుమేశ్ పతిరగే ప్రస్థానం ఎంతో ఆసక్తికరమైనది.



జావెలిన్ క్రీడలోకి రాకముందు అతను ఒక క్రికెటర్. అండర్-18 కేటగిరీలో శ్రీలంక పేసర్ ఇషాన్ మలింగ తర్వాత గంటకు 134 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేసిన రెండో ఫాస్టెస్ట్ బౌలర్‌గా అతనికి పేరుంది. అయితే, కోచ్ టోనీ ప్రసన్న ప్రోత్సాహంతో జావెలిన్ వైపు మళ్లినట్లు పతిరగే 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపాడు. "నాకు జావెలిన్‌ను పరిచయం చేసింది కోచ్ టోనీనే. ఆయన నాకు క్రీడ గురించే కాదు, జీవితం గురించి కూడా నేర్పించారు" అని పేర్కొన్నాడు.

## ఒక్క మంచి త్రో చాలు: నీరజ్ చోప్రా

ఈ ఓటమిపై నీరజ్ చోప్రా స్పందిస్తూ.. "విజయానికి ఒక్క మంచి త్రో చాలు. ఈ రోజు అతను ఒక మంచి త్రో వేశాడు. నేను కూడా ఒక మోస్తరు త్రో మాత్రమే వేయగలిగాను" అని అన్నాడు. తిరిగి పోడియంపైకి రావడం సంతోషంగా ఉన్నా, రాబోయే పోటీల్లో మరింత మెరుగవ్వడమే తన లక్ష్యమని నీరజ్ స్పష్టం చేశాడు. గతేడాది ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో ఏడో స్థానంలో నిలిచిన పతిరగే, ఈ విజయంతో జావెలిన్ ప్రపంచంలో కొత్త శక్తిగా ఎదుగుతున్నానంటూ సంకేతాలు పంపించాడు.

# ధోనీ పర్యవేక్షణలో పంత్.. శ్రీలంక సిరీస్‌కు స్పెషల్ ట్రైనింగ్

టీమిండియా స్టార్ వికెట్ కీపర్-బ్యాటర్ రిషబ్ పంత్ త్వరలో శ్రీలంకతో జరగనున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం తన సన్నాహకాలను ప్రారంభించాడు. ఇందులో భాగంగా భారత జట్టు మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీతో కలిసి రాంచీలో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుంటున్నాడు. వీరిద్దరూ జిమ్‌లో ఉన్న ఫొటోను మాజీ స్పిన్నర్ షాబాజ్ నదీమ్ సోషల్ మీడియాలో పంచుకున్నారు. "భారత క్రికెట్‌లోని ఇద్దరు అత్యుత్తమ ఫినిషర్లు" అంటూ నదీమ్ ఈ ఫొటోకు క్యాప్షన్ పెట్టాడు. ప్రస్తుతం పంత్ భారత వైట్-బాల్ జట్లలో సభ్యుడిగా లేనప్పటికీ, శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని టెస్టు జట్టులో మాత్రం కీలక ఆటగాడిగా కొనసాగుతున్నాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్ 2026లో లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్‌గా పంత్ విఫలమయ్యాడు. ఆ టోర్నీలో 28.36 సగటుతో కేవలం 312 పరుగులు మాత్రమే చేయగా, లక్నో జట్టు పాయింట్ల పట్టికలో చివరి స్థానంలో నిలిచింది. ఆ జట్టుకు కూడా గుడ్‌బై చెప్పిన పంత్ ఢిల్లీ క్యాపిటల్స్‌లో చేరాడు. ఈ నేపథ్యంలో శ్రీలంక సిరీస్ అతనికి కీలకం కానుంది. ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్ రాబోయే 9 టెస్టుల్లో కనీసం 7 గెలవాల్సి ఉంది. ఈ క్రమంలో శ్రీలంకపై 2-0 తేడాతో సిరీస్ గెలవడం చాలా



ముఖ్యం. మరోవైపు గాయం కారణంగా ఎంఎస్ ధోనీ ఐపీఎల్ 2026 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. చెన్నై సూపర్ కింగ్స్ హెడ్ కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్ వైదొలగడంతో ధోనీ ఆ జట్టుకు మెంటార్‌గా మారే అవకాశాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి.

వరుసగా మూడు సీజన్లలో ప్లేఆఫ్స్ చేరడంలో విఫలమైన సీఎస్‌కే, జట్టు పునర్వ్యవస్థీకరణపై దృష్టి సారించినట్టు తెలుస్తోంది.

# 9న మహేశ్ బాబు పుట్టిన రోజు

## వారణాసి నుంచి అప్‌డేట్ కోసం అభిమానుల చూపు



సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే నెల ఆగస్టు వచ్చేసింది. ప్రతి ఏడాది ఆగస్టు 9న మహేష్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో భారీ స్థాయిలో సందడి నెలకొంటుంది. ఈసారి కూడా అభిమానులు ఎస్ఎస్ఎంబీ మంత్ పేరుతో సెలబ్రేషన్స్ ప్రారంభించగా, అందరి దృష్టి ఇప్పుడు ఒకే విషయంపై ఉంది.. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వారణాసి' సినిమా నుంచి ఏదైనా ప్రత్యేక అప్‌డేట్ వస్తుందా అని చూస్తున్నారు. దర్శకధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న 'వారణాసి' ప్రస్తుతం భారతీయ సినీ పరిశ్రమలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలిచింది. అడ్వెంచర్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంపై దేశవ్యాప్తంగా మాత్రమే కాదు, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఆసక్తి నెలకొంది. మహేష్ బాబు కూడా ఈ సినిమా కోసం పూర్తిగా కొత్త లుక్, ప్రత్యేకమైన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో కనిపించనున్నట్లు సమాచారం. చిత్ర బృందం ఇప్పటికే సినిమా షూటింగ్‌లో కీలక భాగాన్ని పూర్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం మరికొన్ని భారీ యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా లుక్ గోప్యంగా ఉండేలా రాజమౌళి ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నారని, అందుకే మహేష్ బాబు ఇటీవల కాలంలో పబ్లిక్ ఈవెంట్లకు కూడా చాలా తక్కువగా హాజరవుతున్నారని తెలుస్తోంది. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఆయన సినిమాలకు సంబంధించిన పోస్టర్, టీజర్ లేదా గ్లింప్స్ విడుదల చేయడం గత కొన్నేళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది కూడా 'వారణాసి' నుంచి ప్రత్యేక అప్‌డేట్ ఉంటుందనే ఆశతో అభిమానులు ఎదురుచూస్తున్నారు.

# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు.రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.

## పూజాహెగ్డే పెళ్లికి గ్రీన్ సిగ్నల్!




టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు గ్లామర్‌తో నటనతో అలరించిన నటి పూజాహెగ్డే వ్యక్తిగత జీవితానికి సంబం ధించిన ఓ ఆసక్తికర వార్త వైరల్ అవుతోంది. తాజాగా అమ్మడు వివాహం గురించి ఓ కీలక నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. పూజాహెగ్డే పెళ్లికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. త్వరలోనే వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతుందంటూ బాలీవుడ్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. గత కొంతకాలంగా పూజాహెగ్డేకు సరైన అవకాశాలు రాని సంగతి తెలిసిందే. దీంతో అమ్మడు కెరీర్‌తో పాటు వ్యక్తిగత జీవితానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే పూజ తల్లిదండ్రులు కుదిర్చిన పెళ్లికి సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇండస్ట్రీకి చెందినవారా ? వ్యాపార రంగం నుంచి ఎవరైనా వస్తారా? అనే దానిపై క్లారిటీ లేదు గానీ.. కుటుంబ సభ్యులు మాత్రం మంచి వరుడిని వెతికే పనిలో నిమగ్నమైనట్లు ప్రచారం జరుగుతోంది. పూజాహెగ్డే తల్లిదండ్రులు తగిన వరుడిని అన్వేషిస్తున్నారని.. త్వరలోనే ఈ విషయమై కుటుంబ సభ్యుల సమక్షంలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. నటిగా ఎన్నో విజయాలను అందుకున్న పూజాహెగ్డే ఇప్పుడు జీవితంలో కొత్త దశలోకి అడుగుపెట్టాలని నిర్ణయించుకోవడం పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో పూజాహెగ్డే ప్రేమ వ్యవహారాలకు సంబంధించి పలుహ్యార్లు రూమర్స్ వినిపించినప్పటికీ వాటిని ధృవీకరించలేదు. కెరీర్ పట్ల పూర్తి ఏకాగ్రత పెట్టిన అమ్మడు ఇప్పుడు కుటుంబం కోరిక మేరకు వివాహానికి సిద్ధమవ్వడం విశేషం. వివాహం తర్వాత కూడా సినిమాలు కొనసాగిస్తారా లేదా అనే దానిపై ఇంకా ఎలాంటి స్పష్టత రాలేదు. ప్రస్తుతం పెళ్లి వార్త నెట్టింట మార్మోగిపోతోంది. గ్లామరస్ హీరోయిన్‌గా టాలీవుడ్, బాలీవుడ్‌లలో స్టార్ హీరోల సరసన నటించిన పూజాహెగ్డే అందచందాలతో కోట్లాది మంది అభిమానులను సంపాదించుకున్నారు.

## టాక్సిక్ ట్రైలర్ 8న గ్రాండ్‌గా విడుదల

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్డేట్ అందించారు. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా చిత్ర యూనిట్ తాజాగా ట్రైలర్ రిలీజ్ డేట్ ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, ఒక సరికొత్త పోస్టర్ ను విడుదల చేసి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. గీతూ మోహన్ దాస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న ఈ సాలిడ్ యాక్షన్ డ్రామాపై ఇప్పటికే సినీ వర్గాలలో భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. రీసెంట్ గా రామాయణ ప్రాజెక్ట్ తో పాటు రావణాసురుడి పాత్రలో యష్ గెటప్ మరియు ప్రెజెన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ సినిమా కంటే ముందే బాక్సాఫీస్ ముందుకు రాబోతున్న 'టాక్సిక్' తో యష్ ఏ స్థాయిలో విధ్వంసం సృష్టిస్తాడనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో తాజాగా విడుదల చేసిన బ్లాక్ అండ్ వైట్ పోస్టర్ సినిమా మూడ్ ఏంటో స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ పోస్టర్ తో పాటు మేకర్స్ అనౌన్స్ చేసిన వివరాల ప్రకారం, ఈ భారీ బడ్జెట్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సినిమా ట్రైలర్ ను వచ్చే ఆగస్టు 8 న అత్యంత గ్రాండ్ గా లాంచ్ చేయనున్నారు. ఈ చిత్రంలో నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి వంటి స్టార్ హీరోయిన్లు, నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ (మరియు మాన్సర్ మైండ్ క్రియేషన్స్)సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్ తో ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఇక కేజీఎఫ్ లాంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత కేవీఎన్ ప్రొడక్షన్స్ తో యష్ చేస్తున్న ఈ ప్రాజెక్ట్ పై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలున్నాయి.

# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల



వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళమించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నా యి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిధికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి.ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.



# లవ్, బ్రేకప్ వార్తలపై అనుపమ పరమేశ్వరన్ స్పందన

ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తమిళ్ యంగ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో తన లవ్ లైఫ్, బ్రేకప్ వార్తలపై వస్తున్న ఊహాగానాలపై ఎట్టకేలకు స్పందించింది. నెట్టింట వైరల్ అవుతున్న రూమర్లకు స్వస్తి పలుకుతూ ఆమె చేసిన ఎమోషనల్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గత ఏడాది కాలంగా తన జీవితంలో అనేక ఒడిదుడుకులు, మానసిక సంఘర్షణలు ఎదుర్కొన్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సమయంలో అత్యంత కష్టమైన పరిస్థితులను దాటుకుని ముందుకు రావాల్సి వచ్చిందని తెలిపింది. "గత ఏడాది నా జీవితంలో అత్యంత సంక్లిష్టమైన, కష్టతరమైన ఘట్టం నడిచింది. ఆ కష్టాలను దాటుకుని, ఇప్పుడు మళ్లీ నా జీవితంలో సంతోషం, ప్రశాంతత వైపు అడుగులు వేస్తున్నాను" అని అనుపమ పేర్కొంది. పరిస్థితులు ఎలా ఉన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం, స్వీయ స్వేచ్ఛను ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని చెబుతూ... అభిమానులు, శ్రేయోభిలాషులు అందించిన మద్దతుకు ధన్యవాదాలు తెలిపింది. తమిళ యంగ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో ప్రేమాయణం, తదనంతర బ్రేకప్ వార్తలపై మీడియాలో రకరకాల కథనాలు షికారు చేస్తున్న నేపథ్యంలో, ఆమె పరోక్షంగా ఇచ్చిన ఈ స్పష్టతతో ఆ పుకార్లన్నింటికీ తెరపడినట్లయింది.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342